క్లుప్తంగా

రక్తదాన శిబిరానికి హాజరు కావాలి

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని జనార్ధన్‌రెడ్డి గార్డెన్‌లో నిర్వహించే రక్తదాన శిబిరానికి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హాజరు కావాలని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాట్లాడారు. రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.

వైభవంగా భీమన్న పండుగ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు సోమవారం భీమన్న పండుగను ఘనంగా నిర్వహించారు. స్థానిక కోలిపురా కాలనీలోని హనుమాన్ దేవాలయం నుంచి భీమన్న దేవుడి ప్రతిమను గాంధీ పార్కులోని భీమన్న దేవస్థానానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. పట్టణ వీధుల గుండా సాగిన శోభాయాత్ర ఆకట్టుకుంది. పాడిపంటలు పండాలని నైవేద్యాన్ని సమర్పించారు. ఎమ్మెల్యే జోగు రామన్న ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ నాయకులు పాయల్ శంకర్, చిట్యాల సుహాసిని రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు శివయ్య, నారాయణ, గంగన్న, పోచన్న, లస్మన్న పాల్గొన్నారు.

బాధ్యతగా మొక్కలు పెంచాలి

బోథ్: బాధ్యతగా మొక్కలు పెంచాలని బోథ్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి హుస్సేన్ అన్నారు. సోమవారం స్థానిక వేంకటేశ్వర ఆలయంలో ఉసిరి మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ చంద్రశేఖర్ రెడ్డి, పూజారి పండరిలు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ఇంద్రవెల్లి: అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్యాగ్ దత్త డిమాండ్ చేశారు. సోమవారం ఎంఈవో నారాయణకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో కనీస వసతులు కల్పించకుండా, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వంచిత్ బహుజన అఘాడి, దళిత సంఘాల నాయకులు పెందోర్ అంకుష్, సోన్‌కాంబ్లే బాబాసాహెబ్, కాంబ్లే అతిష్, సూర్యవంశీ ఉత్తం, కాంబ్లే సునీల్, విక్రమ్, కైలాస్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

బజార్‌హత్నూర్: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. సోమవారం మండలంలోని గులాబ్‌తండా గ్రామంలో రూ.20 లక్షల ఐటీడీఏ నిధులతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, ఎంపీడీవో చౌహన్ రాధ, కానిందే రాజారాం, రుక్మాన్‌సింగ్, మొట్టే కిరణ్, ఎంపీవో మహేందర్ రెడ్డి, సర్పంచ్‌లు విద్యాసాగరా, లక్ష్మణ్, పర్చ సాయన్న, కుర్మే లక్ష్మణ్, ప్రభు, సాయిచైతన్య, నర్సారెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

ఆదిలాబాద్‌రూరల్: ఆడ పిల్లలు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని వాటిపై అవగాహన పెంపొందించుకోవాలని షీటీం ఇన్‌చార్జి ఏఎస్సై సునీత అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. వేధిస్తే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, క్యూఆర్ కోడ్, ఫోక్సోయాక్ట్, చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యమోహన్, డబ్ల్యూహెచ్‌జీ విజయ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఇంద్రవెల్లి: సీఎం కేసీఆర్ కైతీ లబానాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కైతీ లబానాల (మథుర)సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాన్‌సింగ్‌నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కైతీ లబానాలను ఎస్టీలో చేరుస్తామని హామీ ఇచ్చినా.. ఇప్పటి వరకు చేర్చలేదన్నారు. ఓట్ల కోసం మథురాలను వాడుకొని వదిలేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కైతీ లాబానా(మథుర)సంఘం జిల్లా కోశాధికారి చోపాడే బద్దుసింగ్, నిధాన్‌సింగ్, ఇందల్‌సింగ్, కర్తార్‌సింగ్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రజావేదిక

సిరికొండ: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 2020- 23 వరకు చేపట్టిన పనులపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేశ్ అధ్యక్షతన డీఆర్‌డీవో కిసాన్ ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ ద్వారా 1237 వర్క ఐడీలతో రూ.12కోట్ల 28 లక్షల నిధులతో వివిధ పనులు చేపట్టినట్లు తనిఖీ బృందం ఎస్ఆర్‌పీ కొమురయ్య తెలిపారు. చిన్నచిన్న అవకతవకలు తప్పించి పనులు సక్రమంగానే జరిగాయన్నారు. ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు, వైస్ ఎంపీపీ సాబ్లే సాగర్‌బాయి, అడిషనల్ డీఆర్‌డీవో రాథోడ్ రవీందర్, ఇచ్చోడ క్లస్టర్ ఏపీడీ సిద్దిక్, సర్పంచ్‌లు, టీఏలు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి



పల్లకిలో ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు



ఆదిలాబాద్: హారతి తీసుకుంటున్న భక్తులు



తలమడుగు: పూజలు చేస్తున్న జెడ్పీటీసీ అనిల్ జాదవ్

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయ, సాయిబాబా దేవాలయాల్లో వేకువజాము నుంచే నుంచే భక్తుల సందడి కనిపించింది. ఆలయాల నిర్వాహకులు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అర్చకులు అభిషేకాలు, పల్లకీ సేవ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని దత్తాత్రేయ మందిరం, శాంతినగర్, రాజీవ్‌నగర్, క్రాంతినగర్ కాలనీలోని సాయిబాబా దేవాలయాలు, శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠం, టీచర్స్ కాలనీలోనీ శ్రీ నిలోమా అడానేశ్వర్ ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. – సాక్షి, నెట్‌వర్క్

ఎమ్మెల్యే రామన్నకు వినూత్న శుభాకాంక్షలు



కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ముందస్తు జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని తెలంగాణ క్రీడ పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రీడా పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే జోగు రామన్న మాస్కులను ధరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేకే స్విమ్మింగ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కేక్‌కట్ చేసి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వజ్రమాల, కేకే స్విమ్మింగ్ అకాడమీ నిర్వాహకుడు కొమ్ము కృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

ఆదిలాబాద్‌రూరల్: మారుమూల గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. దుబ్బగూడ నుంచి తిప్ప, హత్తిగుట్ట మీదుగా చేపట్టనున్న రహదారి నిర్మాణానికి సంబంధించిన పనులపై అధికారులతో చర్చించారు. అనుమతుల విషయమై సంబంధిత అటవీశాఖ అధికారులతో చర్చించారు. దుబ్బగూడ వంతెన నిర్మాణాన్ని పర్యవేక్షించి సూచనలు చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తూ, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ గంద్రత్ రమేశ్, ఐటీడీఏ ఇంజనీర్ అధికారి సంతోశ్, పాల్గొన్నారు.

విద్యార్థులకు షూల పంపిణీ

జైనథ్: మండలంలోని పెండల్‌వాడ, మాండగాడ గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల్లో ఎమ్మెల్యే జోగు రామన్న విద్యార్థులకు ఉచితంగా షూలు అందించారు. మంగళవారం ఎమ్మెల్యే జోగు రామన్న జన్మదినం సందర్భంగా పెండల్‌వాడకు చెందిన టీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, మాండగాడకు చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ ముక్కెర ప్రభాకర్‌లు సోమవారం వారి గ్రామాల్లోని షూలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్దన్, నాయకులు సర్సన్ లింగారెడ్డి, సురేశ్, అశోక్, ప్రహ్లాద్, మహేందర్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆదిలాబాద్‌టౌన్: గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గౌడ గడప హరితహారం కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్‌లో నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. గౌడ కులస్తులు ఐక్యంగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, గజానంద్, సాయి కుమార్, సంతోశ్, గజానన్, రామేశ్వర్, భూమన్న, అశోక్ స్వామి, సాజిద్, స్వరూప పాల్గొన్నారు.

‘అర్హులందరికీ భూమి పంచాలి’



ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామీణ పేదల సంఘం నాయకులు



పీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

- ఐటీడీఏ ఎదుట ధర్నా

ఉట్నూర్‌రూరల్: అర్హులైన వారందరికీ భూమి పంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతావత్ రాందాస్ మాట్లాడుతూ.. భూమిలేని ఆదివాసీ గిరిజన, గిరిజనేతర పేదలు కడెం కెనాల్ కింద పరంపోగ్ భూమిని వ్యవసాయానికి అనుకూలంగా చేసుకున్నారని, భూమి అడవి ప్రాంతానికి ఆనుకుని ఉండడంతో అటవీ అధికారులు, పోలీసు అధికారులు కలిసి వందల మందిపై కేసులు పెట్టారని, నేటికీ ఆ కోర్టు కేసు ఎదుర్కొని ఆర్థికంగా చితికిపోయిన నిరుపేద కుటుంబీకులు కుటుంబ భారాన్ని నెట్టుకొస్తున్నారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గిరిజన, దళిత నిరుపేదలకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ నిజమైన బాధితులకు ఇవ్వడం లేదని, అనుకూలమైన వారికి పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరిగే సర్వేలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, భూమి ఉన్న వారికే భూమి చెందేలా స్థానిక అధికారులు ప్రయత్నిస్తున్నారన్నారు. వెంటనే రీ సర్వే చేయించి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అనంతరం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్‌కు వినతిపత్రం అందించారు. ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. నిరసనలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొటికెల ఆశన్న, ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు దారంగుల ఎల్లయ్య, నర్సయ్య, బోడ కిషన్, చంద్రయ్య, రాజమౌళి, ధర్మ ఉన్నారు.

రైతుబంధు డబ్బులు అందించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్



మాట్లాడుతున్న పాయల్ శంకర్

తలమడుగు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే రైతుబంధు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధి, ఉపాధి హామీ డబ్బులను బ్యాంకు అధికారులు పాత బాకి కింద జమ చేయవద్దని, వెంటనే ఆ డబ్బులను చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పల్సి(బి), పల్సి(కె), పల్సి(బి) తండా, కోసాయి, ఉమ్రి, దహెగాం, కప్పర్‌దేవి గ్రామాలకు సంబంధించిన డబ్బులు చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులతో మాట్లాడి అందించడం జరిగిందన్నారు. రైతులకు ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్, నల్ల రత్నాకర్ రెడ్డి, ఉష్కం రఘుపతి, జ్యోతి, స్వామి పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులను పట్టించుకోని ప్రభుత్వం

ఆదిలాబాద్: మున్సిపాలిటీలో విలీనమైన కాలనీల్లో ప్రజలు ఇబ్బందులు బీఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. ఆదిత్య నగర్‌కాలనీలో సోమవారం పర్యటించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మౌలిక వసతులు కల్పించలేదన్నారు. రత్నాకర్ రెడ్డి, గంగారెడ్డి, రఘుపతి, స్వామిరెడ్డి, సాయి, నవీన్ భూమేష్, సాయి, రాజేష్, ధోని జ్యోతి పాల్గొన్నారు.

నేడు పోడు పట్టాల పంపిణీ

ఉట్నూర్‌రూరల్: పోడు భూములు సాగుచేస్తున్న గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పోడు పట్టాలను ఇటీవల సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్‌లో ప్రారంభించిన విషయం తెలసిందే. కాగా ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాలకు చెందిన పోడు భూముల సాగు చేసుకునే గిరిజనులకు అటవీ, పర్యావరణ, న్యాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేయనున్నారు. స్థానిక కేబీ కాంప్లెక్స్‌లో పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేశారు. డివిజన్ పరిధిలోని ఉట్నూర్ మండలంలో 1489, సిరికొండ 755, ఇంద్రవెల్లి 376 మందికి నూతన పోడు పట్టాలు అందించనున్నారు. పోడు భూములకు పట్టాలు రావడంతో పోడు రైతులు సంతోశం వ్యక్తం చేస్తున్నారు.

డీఎల్ఎస్ఏ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: న్యాయ సేవాధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి సీహెచ్. వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. సోమవారం డీఎల్ఎస్ఏ కార్యాలయంలో మాట్లాడారు. న్యాయసేవ ద్వారా కేసుల పరంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ వైకల్యం గల వారికి, మహిళలు, పిల్లలకు ఉచితంగా న్యాయ సహాయం అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారం చేస్తే ఫోక్సో కేసులు, నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతే పరిహారం అందించేలా డీఎల్ఎస్ఏ కృషి చేస్తుందన్నారు. సమావేశంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే, హైకోర్టు లీగల్ అడ్వైజర్ డి.ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి వరప్రసాద్

విజయవంతం చేయండి

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఓపీ పాత భవనంలో ఈనె 6న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా మహసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ పిలుపునిచ్చారు. సోమవారం మాట్లాడుతూ.. సమస్యల సాధనకు మెడికల్ ఎంప్లాయీస్ ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేయాలన్నారు. ఇందులో ఏఐటీయూసీ నాయకులు సిర్ర దేవేందర్, కుంటాల రాములు, మెరుగు శివయ్య పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీకి విద్యార్థుల ఎంపిక

తాంసి: మండలంలోని కప్పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించారు. విద్యార్థులు కేమ కరణ్, చాటొపెల్లి స్వాతి, తోస్ప్ సంజన ఎంపికయ్యారు. హెచ్‌ఎం కిష్టన్న, సర్పంచ్ సదానంద్ అభినందించారు.

బోథ్: బాసర ట్రిపుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. డి.సౌరభ్, డి. కార్తీక్ సాయి, కె. రక్షిత్ గౌడ్, డి.వైశాలి, బి. సన్నిధి, ఎం. నిరూపమ, డి.వైష్ణవి, సాహితి, పల్లవి, అక్షర రెడ్డిలు ఎంపికయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉమేష్, సిబ్బంది అభినందించారు.

గుడుంబా స్థావరంపై దాడులు



తనిఖీ చేస్తున్న ఎస్సై సునీల్

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని ప్రబుద్దనగర్‌లో గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై సోమవారం సాయంత్రంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై సునీల్ తెలిపిన వివరాల ప్రకారం .. ముందస్తు సమాచారంతో ప్రబుద్దగనర్‌లోని దహికాంబ్లే లక్ష్మణ్ నివాసంలో తనిఖీలు చేసి, ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతడిపై కేసు నమోదు చేశామన్నారు. ఎక్కడైనా గుడుంబా తయారు చేసినట్లు తమ దృష్టికి వస్తే దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏఎస్సై లక్ష్మణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

సిరికొండ: మండలంలోని చిమ్మన్‌గూడి గ్రామంలో ముందస్తు సమాచారం ప్రకారం సోమవారం తనిఖీ నిర్వహించగా గ్రామానికి చెందిన చౌహన్ ధరంసింగ్ వద్ద ఎనిమిది లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు ఎస్సై నీరేష్ తెలిపారు. ధరంసింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎవరైనా గుడుంబా అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

‘విద్య పేరిట వ్యాపారం’



ఫిర్యాదు పత్రాలు చించివేస్తున్న నాయకులు

బోథ్: విద్య పేరిట విద్యాసంస్థలు వ్యాపారాలు చేస్తున్నాయి. చదువుకు కావాల్సిన పుస్తకాలను పాఠశాలలే విక్రయిస్తున్నాయి. బహిరంగ మార్కెట్‌లో కన్నా.. అధిక ధరలకు విక్రయిస్తున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల లబోదిబోమంటున్నారు. తాజాగా సోమవారం మండలంలోని పొచ్చర క్రాస్ రోడ్డు వద్ద గల సెయింట్ థామస్ పాఠశాలలో అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుమేర్ పాషా అన్నారు. ఈ విషయమై ఎంఈవో, డీఈవో, జిల్లా కలెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా ఫిర్యాదు చేసిన పత్రాలను పాఠశాల ఎదుట చింపివేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

సమాచారం

బౌద్ధ మహార్ కార్యవర్గం ఎన్నిక

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలో బౌద్ధ మహార్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యేరేకార్ ఆనంద్‌రావ్, ఉపాధ్యక్షుడిగా యేరేకార్ వినీత్, కోశాధికారిగా పాములగా సునీల్, ప్రధాన కార్యదర్శిగా భగత్ రాజు, కార్యదర్శిగా యేరేకార్ యశ్వంత్ రావ్, పాటిల్ గంగాధర్, సలహాదారులుగా కాంబ్లే సిద్ధార్థ, భగత్ నారాయణను ఎన్నుకున్నట్లు మునేశ్వర్ సోమన్న తెలిపారు.

ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

బోథ్: ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్‌కు జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తూరి సంపత్ ఆధ్వర్యంలో కలెక్టర్ రాహుల్ రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. మదన్మోహన్, కత్తూరి విశ్వనాథ్, పాల్దే ప్రసాద్, సీహెచ్ వెంకటేశ్, చంద్రకాంత్, కృష్ణ, రావుల సుభాష్, కొత్తూరి శ్యామ్, సంతోశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

బోథ్: మండల కేంద్రానికి చెందిన పలువురు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, నియోజకవర్గ నాయకులు ఆడె గజేందర్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు ప్రఫుల్ చందర్ రెడ్డి, మహమూద్, మహేందర్, కళ్లెం నారాయణ రెడ్డి, ఆడె వసంత్, షేక్ ఇమామ్, సద్దాం, అబ్రార్ పాల్గొన్నారు.

ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్‌కు సన్మానం

కైలాస్‌నగర్: జిల్లా ట్రెజరీ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. హరికను సోమవారం పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాయకులు కొమ్ము కృష్ణ కుమార్, కుడాల రవీందర్ రెడ్డి, జింక నరహరి, గౌరు ఈశ్వర్, గుమ్మడి రవీందర్ రెడ్డి, నర్రా నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

బస్సు సర్వీస్ పునరుద్ధరించాలి

ఎదులాపురం: తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానీరెడ్డికి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. నాయకులు లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభ విజయవంతం చేయండి

బోథ్: ఇచ్చోడలో ఈనెల 17న నిర్వహించే బీఎస్పీ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జంగుబాపు, మండల అధ్యక్షుడు పవన్ కుమార్, ఉపాధ్యక్షుడు రత్నపురి దశరథ్, పట్టణ అధ్యక్షుడు నగేశ్, నవీన్, అరుణ్ కుమార్, శివ, రఘు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

బోథ్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు టేబుల్ టెన్నిస్ కిట్‌ను మాజీ ఎంపీ నగేశ్‌తో కలిసి సోమవారం అందజేశారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.5 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ప్రిన్సిపాల్ ఉమేష్ రావు, సర్పంచ్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం వైపు పయనించాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికం వైపు పయనించాలని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. గురుపౌర్ణిమను పురస్కరించుకొని సోమవారం మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పౌరదేవిని దర్శించుకున్నారు. బంజారా ఆరాధ్య దైవం సంత్ రామారావు మహరాజ్ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దైవచింతనతోనే మోక్ష మార్గం లభిస్తుందని, అందరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు.

జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన మండల వాసి

జైనథ్: జూన్ 26, 27 తేదీల్లో హర్యానా రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి జూనియర్ టార్గెట్ బాల్ పోటీల్లో మండలంలోని నిరాల గ్రామానికి చెందిన రామగిరి ప్రవీణ, ఆనంద్ దంపతుల కుమారుడు రామగిరి మణికంఠ సత్తా చాటాడు. మొత్తం 12మంది ఉండే టీంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి మణికంఠ ఒక్కడే ఎంపికయ్యాడు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో తెలంగాణ తరఫున పాల్గొన్నాడు. మహారాష్ట్ర మొదటి స్థానంలో నిలవగా తెలంగాణ రెండవ స్థానం కైవసం చేసుకుంది. దీంతో మణికంఠను జిల్లా టార్గెట్ బాల్ సెక్రెటరీ నన్నపు స్వామి, కోచ్ వీజీఎస్ రాకేష్, గ్రామ సర్పంచ్ సునంద ప్రభాకర్, ఎంపిటీసీ వైష్ణవి చంద్రకాంత్ చౌదరి, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాక్షించారు.

పదోన్నతులు చేపట్టాలి

నార్నూర్: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. సోమవారం గాదిగూడ మండలంలోని లోకారి(కె) ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో కరపత్రాలు ఆవిష్కరించారు. కాదాసు రాజేశ్వర్, అరవింద్, కృష్ణ, మహేష్, కిషోర్, సాయికాంత్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

బోథ్: పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండలంలోని పార్డి(బి) గ్రామస్తులు సోమవారం క్షీరాభిషేకం చేశారు. రైతుబంధు, రైతుబీమా వర్తింప చేస్తున్నందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ జుగ్నక్ మారుతి, పటేల్, జంగు, సుంగు, లక్ష్మణ్, జగదీష్, ధర్మన్న పాల్గొన్నారు.

‘గిరిజనేతరులకు పోడుపట్టాలు ఇవ్వాలి’



మాట్లాడుతున్న నాయకులు

నేరడిగొండ: ప్రభుత్వం గిరిజనేతరులకు కూడా పోడుపట్టాలు ఇవ్వాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు సాబ్లే సంతోశ్‌సింగ్, సోలంకి ప్రశాంత్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. గిరిజనేతరులకు కూడా పట్టాలు అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పట్టాలు వస్తాయనే ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ తక్షణమే స్పందించి పట్టాలతో పాటు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బొంతుకుల శ్రీను, బాక్రే శేఖర్ పాల్గొన్నారు.